నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక
సంచిక :01 సంపుటి : 142 ఆదివారం 17 డిసెంబర్ 2023 పేజీలు 4. వేల :4 /

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

# కేరళలో కొత్త వేరియంట్ కలకలం..

## -వెలుగులోకి జేఎన్1 వేరియంట్.



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ డిసెంబర్ 16:

దేశంలో మరోసారి కోవిడ్ కేసుల్లో పెరుగుదల కనపిస్తోంది. తాజాగా కేరళలో కొత్తగా కోవిడ్ సబ్‌వేరియంట్ వెలుగులోకి వచ్చింది. జే ఎన్ వన్ సబ్‌వేరియంట్‌ని కనుగొన్నారు.చైనాలో కేసులకు కారణమవుతున్న ఈ వేరియంట్‌ని తొలిసారిగా కేరళలో గుర్తించారు. జే ఎన్ వన్ సబ్‌వేరియంట్, %దీూ%.2.86 వేరియంట్‌గా కూడా పిలుస్తారు. మొదటిసారిగా సెప్టెంబర్ 2023లో అమెరికాలతో ఇది కనుగొనబడింది.

ప్రస్తుతం ఈ కొత్త వేరియంట్ గుర్తించడంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన పెరుగుతోంది. కోవిడ్-19 సబ్-వేరియంట్ జే ఎన్ వన్ కేసు డిసెంబర్ 8న కేరళలో కనుగొనబడింది. 79 ఏళ్ల మహిళ శాంపిల్లను పరీక్షించగా ఈ కొత్త వేరియంట్ ఉన్నట్లు గుర్తించారు. ఈ వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందడంతో పాటు మానవుడి రోగ నిరోధక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని వైద్యులు చెబుతున్నారు.

ఇంతకముందు సింగపూర్ దేశంలో ఒక భారతీయ టూరిస్ట్‌కి కూడా జె ఎన్ వన్ సబ్-వేరియంట్ ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు తిరుచిరాపల్లి జిల్లాకు చెందిన వ్యక్తిలో దీన్ని కనుగొన్నారు. ఆ తర్వాత దేశంలో మరెక్కడా కూడా ఈ వేరియంట్ కనిపించలేదు. తాజాగా కేరళలో వెలుగులోకి రావడంతో వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది.కోవిడ్-19 వేరియంట్ %దీూ%.2.86కి %జీచీ%.1 సబ్ వేరియంట్. ఈ వేరియంట్ ద్వారా ఇప్పటి వరకు ఆస్పత్రిలో చేరడం, తీవ్రమైన అనారోగ్యానికి గురికాలేదని %×చీూజూ+% చీఫ్, ఎన్ కె అరోరా చెప్పారు. దాదాపుగా ఏడు నెలల అనంతరం భారత్‌లో కోవిడ్ కేసులు పెరుగుతున్నాయి. ఇప్పటికే పలు పాశ్చాత్య దేశాల్లో జేఎన్ 1 వ్యాప్తి పెరుగుతోంది.

# చంద్ర బాబుకి పీకే పై కన్ను..!



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 15:

రాజకీయ చదరంగంలో స్వబలంతో పాటు ప్రత్యర్థులను దెబ్బ తీసే చతురత కూడా చాలా ముఖ్యం. సరైన ఎత్తుగడలు వేసి ప్రత్యర్థులను చిత్తు చేసేలా వ్యూహాలు రచించినప్పుడే పార్టీ బలం పెంచుకునే వీలుంటుంది.అందుకే రాజకీయ నేతలు తమ పార్టీని బలపరిచేందుకు వ్యూహకర్తలను నియమించుకుంటూ ఉంటారు. వారి వ్యూహాల అనుసారంగా పార్టీ కార్యాచరణను రూపొంచుకుంటూ ఉంటారు. గత ఎన్నికల్లో వైసీపీ విజయంలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పాత్ర ఎక్కువే అనే సంగతి అందరికీ తెలిసిందే. అందుకే ఈసారి టీడీపీ కూడా వ్యూహకర్త విషయంలో గట్టిగానే ఫోకస్ చేస్తూ వచ్చింది. ప్రస్తుతం టీడీపీకి రాబిన్ శర్మ వ్యూహ కర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన వ్యూహాలు టీడీపీకి మంచి మైలేజ్ తెచ్చిపెడుతున్నాయి.

సైకో పోవాలి సైకిల్ రావాలి, ఇదేం ఖర్మ రాష్ట్రానికి, బాబుతో అభివృద్ధి సాధ్యం%శా% ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రజలకు చేరువ కావడంతో రాబిన్ శర్మ వ్యూహాలే ప్రధాన పాత్ర పోషించాయి. అయితే ఏపీలో మరికొద్ది రోజుల్లో ఎన్నికలు జరగనుండగా.. ఇంకా పకడ్బందీ వ్యూహాలతో ప్రజల్లోకి వెళ్లాలని టీడీపీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే గతంలో వైసీపీకి వ్యూహకర్తగా పని చేసిన ప్రశాంత్ కిషోర్ ను చంద్రబాబు రంగంలోకి దించబోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గత ఎన్నికల తర్వాత వైసీపీకి దూరంగా ఉంటున్నారు పికే. ఈ నేపథ్యంలో చంద్రబాబు తన చతురతతో పికేను టచ్ లోకి తెచ్చినట్లు వినికిడి. పైగా గత ఎన్నికల్లో వైసీపీ విజయానికి బాటలు వేసినవాడు కావడంతో ఆ పార్టీ బలాలు బలహీనతలు పికే పసిగట్టే అవకాశం ఉంది. అందుకే ఎలాగైనా ప్రశాంత్ కిషోర్ ను రంగంలోకి దించే ఆలోచనలో చంద్రబాబు ఉన్నట్లు టాక్. ఇప్పటికే నారా లోకేశ్ పీకే తో చర్చలు కూడా జరిపినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పీకే ఎంట్రీ ఇస్తే ఆయన రాకతో టీడీపీలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో చూడాలి.

# జగన్ దూకుడుతో ప్లాన్ మార్చిన చంద్రబాబు..?

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 16:

ఏపీలో ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న కొద్దీ ఓవైపు ప్రత్యర్థులపై మాటల దాడిని తీవ్రతరం చేస్తున్న రాజకీయ పార్టీల అధినేతలు, మరోవైపు వ్యూహాలకు సైతం పదునుపెడుతున్నారు.ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఇన్ ఛార్జ్ లను మార్చడం ప్రారంభించిన వైఎస్ జగన్.. గెలుపు గుర్రాలకే అవకాశం కల్పిస్తున్నారు. దీంతో విపక్ష నేత చంద్రబాబు సైతం ఇప్పుడు తన వ్యూహాల్ని మార్చుకుంటున్నారు.

ఈసారి టీడీపీ అభ్యర్థుల ఎంపికలో సరికొత్త సాంకేతికత ఉపయోగిస్తామని చంద్రబాబు వెల్లడించారు.వైసీపీలో ఎవరైనా మంచివాళ్లు ఉండి టీడీపీలోకి వస్తామంటే ఆలోచిస్తామన్నారు. మునిగే పడవలో ఉండాలని ఎవరైనా ఎందుకు అనుకుంటారు? ఒక చోట దోపిడీ చేసిన వాళ్లను ఇతర నియోజకవర్గాలకు పంపితే గెలుస్తారా? 5 కోట్ల ప్రజలకు, సైకో జగన్‌కు మధ్య ఈసారి ఎన్నికలు జరగబోతున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

మరోవైపు గతంలో మాదిరిగా కాకుండా ఈసారి త్వరగానే అభ్యర్థులను ప్రకటిస్తామని చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో ఉన్నామని, సీట్ల సర్దుబాటు చేసుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఈసారి అభ్యర్థుల ఎంపిక విధానం వినూత్నంగా ఉండబోతోందని హింట్ ఇచ్చేశారు. వైసీపీలోని అసంతృప్తులు తమకెందుకన్నారు. అక్కడ టిక్కెట్ రాలేదని తమ దగ్గరకు వస్తామంటే వారిని ఆదరించాల్సిన అవసరం తమకు లేదన్నారు. వైసీపీలో మంచి వాళ్లు ఉంటే పార్టీలోకి తీసుకునే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. రేపటి నుంచి టీడీపీలో చేరికలకు గేటు తెరుస్తున్న చంద్రబాబు తొలి విడతలో తాడికొండ వైసీపీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవికి కండువా కప్పబోతున్నారు. అక్కడి నుంచి మొదలుపెట్టి వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, అసంతృప్తులకు టీడీపీలో ద్వారాలు తెరవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమం పూర్తి చేసి సాధ్యమైనంత త్వరగా అభ్యర్థుల్ని ప్రకటించేందుకు చంద్రబాబు సిద్ధమవుతున్నారు.



# రెండవ లిస్టుతో..వైసిపి ఎమ్మెల్యేల్లో టెన్షన్ టెన్షన్...



ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 16:

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్ని రకాల వ్యూహాలతో ముందుకెళ్తుంది. వచ్చే ఎన్నికల్లో కుప్పంతో సహా 175 సీట్లు గెలవాలని టార్గెట్‌గా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అస్త్రశస్త్రాలతో రంగంలోకి దిగారు.గెలుపు గుర్రాలకు టిక్కెట్‌లు ఖరారు చేసే పనిలో పడ్డారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా అక్కడి ఎమ్మెల్యేలు, ఇంచార్జిల పనితీరుపై సర్వే నివేదికలు తెప్పించుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. వాటి ఆధారంగా తుది నిర్ణయాలు తీసుకుంటున్నారు. స్థానిక పరిస్థితులు, అభ్యర్థులపై ప్రజల్లో ఉన్న అనుకూల, ప్రతికూల అంశాలు, పార్టీ నేతలతో ఉన్న సంబంధాల ఆధారంగా ఇంచార్జిలపై నిర్ణయం తీసుకుంటున్నారు. ఇప్పటికే 11 నియోజకవర్గాలకు ఇంచార్జిలను మార్పు చేశారు వైసీపీ బాస్.. ఒకవైపు ఈ కసరత్తు జరుగుతుండగానే కేబినెట్ సమావేశంలో సీఎం చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. గతంలో కంటే ఒక 20 రోజులు ముందుగానే ఎన్నికల షెడ్యూల్ ఉండవచ్చని సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ హీట్‌ను పెంచేసాయి. 2019లో మార్చి పదో తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 11వ తేదీన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి, లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి. సీఎం కామెంట్స్ చూస్తే ఫిబ్రవరి మూడో వారంలో లేదా నెలాఖరులో ఎన్నికల షెడ్యూల్ విడుదల కావచ్చని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీఎం జగన్ నోట ముందస్తు మాట రావడంతో వైసీపీ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైంది.

ఎన్నికల్లో గెలుపు కోసం అభ్యర్థుల పనితీరు ఆధారంగా సీఎం జగన్ ముందుకెళ్తున్నారు. ఎక్కడైతే సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇంచార్జిలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందో అలాంటి వారిని మార్చేసి.. వేరే వారికి బాధ్యతలు ఇచ్చేలా జగన్ ముందుకెళు_న్నారు. ఇప్పటికే మొదటి విడత 11మందిని మార్పు చేశారు సీఎం.. వీరిలో ముగ్గురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీటు ఇవ్వలేదు.. ఆయా అభ్యర్థుల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చారు. మరికొంత మందిని వేరే నియోజకవర్గాలకు పంపించారు. ఇలా సీటు కోల్పోయిన సిట్టింగ్ లలో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఉన్నారు. ప్రజల్లో ఆయా ఎమ్మెల్యేలపై సరైన అభిప్రాయం లేనందునే సీటు ఇవ్వడం లేదని వైసీపీ అధిష్టానం స్పష్టం చేసింది. ఇక ముగ్గురు మంత్రులను కూడా వేరే నియోజకవర్గాలకు మార్పు చేశారు వైసీపీ అధినేత.. తాజా పరిస్థితులతో మిగిలిన అభ్యర్థుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. కేబినెట్ భేటీ తర్వాత కూడా చాలామంది మంత్రుల్లో ఇదే టెన్షన్ కనిపిస్తుండటం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రెండో లిస్ట్‌లో ఎవరి పేర్లు ఉంటాయి. తమకు సీటు వస్తుందా? సర్వేల్లో ఏముంది? ఏ జిల్లాలో ఎలాంటి మార్పు ఉంటుంది..? అనే ఆందోళనలో పడిపోయారు వైసీపీ ఎమ్మెల్యేలు.. మొదటి విడతలో ఉమ్మడి గుంటూరుపై ప్రత్యేక దృష్టి పెట్టిన సీఎం జగన్.. సెకండ్ లిస్ట్ కోసం సీటు లేని అభ్యర్థులకు ఇప్పటికే సమాచారం ఇస్తున్నారని తెలిసింది. సెకండ్ లిస్ట్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రపై కసరత్తు జరుగుతున్నట్లు తెలిసింది. సీఎం ముందస్తు ఎన్నికల ప్రకటన తర్వాత ఏ క్షణమైనా రెండో జాబితా విడుదల అయ్యే ఛాన్స్ ఉందని ఎమ్మెల్యేలు అంచనా వేస్తున్నారు.

ఈ నెలాఖరు నాటికి అన్ని స్థానాలపై క్లారిటీ ఇచ్చేలా వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పూర్తి స్థాయిలో దృష్టి పెట్టినట్లు పార్టీ వర్గాల సమాచారం.. జనవరి నుంచి ప్రజాక్షేత్రంలోనే అభ్యర్థులు ఉండేలా ముందుకు వెళ్తున్నారు. అందుకే రెండు రోజుల్లో మరో జాబితా ద్వారా అభ్యర్థుల ప్రకటన వెలువడే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే సీఎం ఆఫీస్ నుంచి సీటు విషయంలో ఫోన్లు అందుకున్న నేతలు తాడేపల్లిలో పార్టీ పెద్దలను కలిసేందుకు ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా ఒకసారి ప్రకటన చేస్తే మళ్లీ ఎలాంటి మార్పులు ఉండవని తెలుస్తుంది. మొత్తంగా ఒకవైపు అభ్యర్థుల ప్రకటన, మరోవైపు సీఎం ముందస్తు వ్యాఖ్యలతో వైసీపీలో ఎన్నికల కోలాహలం నెలకొంది.. అయితే, ఎవరి సీటు ఉంటుంది.. ఎవరి సీటు ఊడుతుంది..? అనేదానికి క్లారిటీ రావాలంటే.. మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# ఆళ్లగడ్డ బి.సి.హాస్టల్ వార్డెన్ సురేష్‌ను సస్పెండ్ చేయాలి.

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ డిసెంబర్ 16:

అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ,విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆళ్లగడ్డ బి.సి.బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలని పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఆనంద్ పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ డిమాండ్ చేశారు.శనివారంనాడు స్థానిక నంద్యాల పట్టణంలో పద్మావతి సర్కిల్ నందు పి.డి.ఎస్.యు ,పి.వై.ఎల్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ హాస్టల్ వార్డెన్ సురేష్ ను సస్పెండ్ చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ.సందర్భంగా పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ ఆనంద్,పి.డి.ఎస్.యు జిల్లా సహాయ కార్యదర్శి బాలాజీ, మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని బి.సి.బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్ అవినీతి,అక్రమాలకు పాల్పడుతూ ,హాస్టల్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమడుతున్నారని పి.డి.ఎస్.యు నాయకులు తెలిపారు.ఆళ్లగడ్డ బి.సి.బాలుర హాస్టల్ నందు విద్యార్థుల సమస్యలకు నిలయంగా మారిందని అన్నారు..హాస్టల్ నందు వార్డెన్ సురేష్ విద్యార్థులకు సగం గంజితో ఉడికిన అన్నం,నీళ్ల పప్పు చారు,కూలిపోయిన కోడిగుడ్లు,అరటిపండ్లు ఇస్తున్నారని అక్కడ ఉన్న విద్యార్థులు పి.డి.ఎస్.యు జిల్లా బృందానికి తెలిపినట్లు వివరించారు.. సరైన పౌష్టికాహారం అందక విద్యార్థులు అర్థ ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు.హాస్టల్ వార్డెన్ విద్యార్థులను దుర్భాశలాడుతూ విద్యార్థులతో హాస్టల్ పరిసరాలను, బాత్రూములను శుభ్రం చేయాలని హుకుం జారిజేస్తు విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్నాడని అన్నారు.త్రాగడానికి, స్నానానికి ఒకే వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని విడుదల చేయడం




వలన అపరిశుభ్రంగా ఉన్న నీటిని విద్యార్థులు త్రాగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.నెలల తరబడి శుభ్రం చేయకుండా ఉన్న వాటర్ ట్యాంక్ నీటిని వినియోగించడం వలన విద్యార్థులకు చర్మ వ్యాధులు సోకి అనారోగ్యంతో బాధపడుతున్నారని అన్నారు.హాస్టల్ నందు విద్యార్థులు ఉండవలసిన చోట హాస్టల్ నందు కుక్కలు,పందులు స్వైరవిహారం చేస్తున్నాయని అన్నారు. హాస్టల్ గదులలో పెచ్చులు ఊడి ,సరైన కిటికీలు, తలుపులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు..ఎవరైనా విద్యార్థులు తమ సమస్యలను చెబితే వారిని హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బంది విద్యార్థులపై భయభ్రాంతులకు గురిచేస్తు, కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారని అన్నారు.హాస్టళ్లలో నేటి వరకు సరిగా మెనూ పాటించడం లేదని విద్యార్థులు తెలిపారన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన మెనూ పాటించకుండా హాస్టల్ వార్డెన్ సురేష్ తన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.ఆళ్లగడ్డ బి.సి.బాలుర హాస్టల్ నందు సమస్యలు విలయతాండవం చేస్తుంటే స్థానిక అసిస్టెంట్ బి.సి.వెల్ఫేర్ ఆఫీసర్ మరియు ఉన్నతాధికారులు నిద్రావస్థలో ఉన్నారని పి.డి.ఎస్.యు ,పి.వై.ఎల్ నాయకులు ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ,ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఆళ్లగడ్డ బి.సి.బాలుర హాస్టల్ సందర్శించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఉపయోగించాల్సిన నిధులను ప్రక్కదారి పట్టించి,హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా అలసత్వం వహిస్తున్న వార్డెన్ సురేష్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పి.డి.ఎస్.యు,పి.వై.ఎల్ ఆధ్వర్యంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఆళ్లగడ్డ బి.సి.బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్ పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి,సస్పెండ్ చేసేంతవరకు ఉద్యమాలను నిర్వహిస్తామని అన్నారు.లేని పక్షంలో రానున్న రోజుల్లో పి.డి.ఎస్.యు జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు ,పి.వై.ఎల్ నాయకులు వినయ్,నవీన్,కిరణ్,బాషా,హరి,నాయక్ పాల్గొన్నారు.

# మాలమహానాడు రాయలసీమ న్యాయ విభాగ అధ్యక్షునిగా డక్క నడిపి చింతలన్న ఏకగ్రీవ ఎన్నిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:

నంద్యాల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు మాలమహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి మా లమహానాడు జాతీయ అధ్యక్షుడు జి .చెన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై డక్క నంద్యాల జిల్లా మహానంది మండలం తమ్మడపల్లె గ్రామానికి చెందిన డక్క నడిపి చింతలన్న ను మాలమహానాడు రాయలసీమ న్యాయ విభాగ అధ్యక్షునిగా నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట గౌరవ అధ్యక్షులు లింగస్వామి ,మరియు నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే ఐజయ్య పాల్గొన్నారు.



# మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఫ్లవర్ యాక్టివిటీ ప్రోగ్రాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:

విద్యార్థులలో సృజనాత్మకను పెంపొందించాలనే ఉద్దేశంతో రకరకాల కార్యక్రమాలు చేయుటలో భాగంగా ఈరోజు మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఫ్లవర్ ఆక్టివిటీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కరస్పాండెంట్ హాలిమా తెలిపారు. ఫ్లవర్ ఆక్టివిటీ కార్యక్రమం ద్వారా రకరకాల పూల గురించి, వాటి రంగుల గురించి విద్యార్థులలో ఒక వైవిద్య భరితమైన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు రకరకాల పుష్పాలతో స్కూల్కు హాజరై అలరించారు.



# జనవరి 7న గిరిజనుల శంఖారావం.

**-గిరిజనుల ఐక్యమత్యంతోనే అభివృద్ధి సాధ్యం... కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ బాబు.**

**-గోడపత్రికలను ఆవిష్కరించిన కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**

ఆంధ్ర ప్రగతి కోడుమూరు డిసెంబర్ 16:

రాష్ట్రంలో ఉన్న గిరిజనులు ఐక్యమత్యంతో ఉంటే మరింత అభివృద్ధి చెందుతారని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు.

శనివారం కర్నూలు నగరంలోని స్థానిక స్టార్టన్ పురంలో కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ గారి కార్యాలయంలో వచ్చేనెల జనవరి 7వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావం గోడపత్రికలను జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో బంజారా ధర్మసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజారాం నాయక్, జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, జిల్లా అధ్యక్షుడు జయరాం నాయక్, గుడుంబాయి తాండ శ్రీను నాయక్, ఆనంద్ విక్రమ్ మరియు ఇతర ఎస్సీ ఎస్టీ నాయకుల కలిసి ఎమ్మెల్యే సుధాకర్ బాబు చేతుల మీదుగా గోడపత్రికలను ఆవిష్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన ఎస్సీ ఎస్టీ వర్గాలకు మేలు చేసేందుకు అన్ని ప్రాంతాల్లో తిరిగి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు.వారి స్థితిగతులను అడిగి




తెలుసుకుని ఆరాధిసి పరిష్కార దిశగా కృషి చేసేందుకు పని చేస్తున్నామని చెప్పారు. ఎస్సీ ఎస్టీలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలియజేశారు. వారి బలోపేతానికి నా వంతు కృషి చేస్తామని తెలిపారు. కోడుమూరు నియోజకవర్గంలో అనేక సమస్యలకు ఇప్పటికే అన్ని విధాలుగా పరిష్కారం చేశామని తెలియజేశారు వారి సంక్షేమ అభివృద్ధికి పాటు పడతానని మీడియా ముఖంగా తెలియజేశారు. వచ్చే నెల జనవరి ఏడవ తేదీన జరిగే గిరిజన శంఖారావ భారీ బహిరంగ సభకు అందరూ సంకటితమై ఐక్యం కావాలని వారి హక్కుల సాధనకు తోడ్పాటుకు ప్రతి ఒక్కరు కృషిచేసి మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిపిఎస్ నాయకులు మరియు ఇతర గిరిజన సంఘాల నాయకులు, స్థానిక వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుంకన్నకు అభినందనలు తెలిపిన విద్యార్థి యువజన సంఘాల నాయకులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్16:

నంద్యాల జిల్లా వైస్సార్ సీపీ ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నూతనంగా నియమితులైన ఎన్. సుంకన్న ని సన్మానించిన రాయలసీమ విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ చైర్మెన్ రామినేని రాజు నాయుడు, కన్వీనర్ షేక్.రియాజ్,కో కన్వీనర్లు పోలూరు దివాకర్, పాలుట్ల రమణ, ఖాదర్ బాషా భాయ్,మరియు కమిటీ సభ్యులు రాజశేఖర్,సురేష్ కుమార్.ఈ సందర్భంగా శనివారం నాడు రాయలసీమ విద్యార్థి, యువజన సంఘం కార్యాలయంలో నూతనంగా నియమితులైన వైస్సార్సీపీ నంద్యాల జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి ఎన్. సుంకన్నని సన్మానించడం జరిగింది అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ సుంకన్న గత 20 సంవత్సరాలుగా విద్యార్థి , యువజన ఉద్యమాలలో పాల్గొని తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ వైఎస్ఆర్సిపి ఆరంభం నుంచి పార్టీలో కొనసాగుతూ , పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ కార్యక్రమంలో పాల్గొంటూ, పార్టీ నిర్వహించేటువంటి అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి మన్నలను పొందినటువంటి సుంకన్నని " ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నంద్యాల వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ కార్యదర్శిగా నియమించబడడం జరిగిందని ఈ సందర్భంగా వారికి రాయలసీమ విద్యార్థి , యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శాలువా కప్పి పూలమాలలతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వైఎస్సార్సీపీ ఎస్టీ సెల్ నంద్యాల కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ మా గిరిజనులకు ఒక సముచిత స్థానం కల్పించినటువంటి వైఎస్ఆర్సిపి పార్టీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా వైఎస్ఆర్సిపి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కి , నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి మరియు కౌన్సిలర్ మురళికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడీ లు వినూత్న నిరసన.

**-కళ్లకు గంతలు మోకాళ్లపై నిలబడి నిరసన.**
**-ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం..**
**అంగన్వాడీ ల హెచ్చరిక.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:

అంగన్వాడీలకు కనీస వేతనం అమలు, సుప్రీంకోర్టుతీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాడ్యూటీని,రాష్ట్రంలోఅమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన మరింత ఉదృతం చేస్తామని అంగన్వాడీ లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయో వరకు నిరవధిక సమ్మె ను కొనసాగిస్తామని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ల నాయకులు హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూఅంగన్వాడీ లు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారనికి 5 వ రోజుకు చేసింది.5 వ రోజు చేపట్టిన నిరసన కార్యక్రమం లో నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో అంగన్వాడీ లు కళ్లకు నల్లగంతాలు కట్టుకుని మోకాళ్ళపై నిలుచుని నిరసన తెలిపారు. నంద్యాల జిల్లా కేంద్రం లో జరిగిన కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ ప్రాజెక్టు కార్యదర్శి సునీత జిల్లా నాయకురాలు నాగరాణి, ప్రసన్న, వీరితో పాటు అంగన్వాడి కార్యకర్తలు నంద్యాల మండలం, నంద్యాల అర్బన్ ప్రాజెక్టు ఆయాలు, టీచర్లుపాల్గొన్నారు.కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు,కె.మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వెంకట లింగం, ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత లు మాట్లాడుతూ అంగన్వాడీ ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని ఖండించారు. ఐదు రోజులుగా అంగన్వాడీ లు సమ్మె చేస్తుంటే నామ మాత్రపు చర్చలు జరిపి మభ్యపెట్టాలని చూస్తుందాన్నారు.గత నాలుగున్నర సంవత్సరాల పాటు అనేక రూపాల్లో ఆందోళనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడంతోనే సమ్మెకు దిగాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రప్రభుత్వం నిరంకుశంగా దుర్మార్గంగా వ్యవహరిస్తూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పాలుగొట్టడం అన్యాయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.తాము కోరేది గొంతెమ్మ కోర్కెలు కాదని ఎన్నికల ముందు జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నామన్నారు.అంగన్వాడీలకు తెలంగాణా కన్న అదనంగా వేతనాలు ఇస్తామన్న హామీని అమలు చేయాలని,రాష్ట్రంలో ఉన్నటువంటి మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలని మినీ వర్కర్లకు ప్రమోషన్లుకల్పించాలని,
రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలకు పెంచాలి. ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు రూపొందించాలి. రాజకీయజోక్యం అరికట్టాలి. ప్రమోషన్ వయస్సు 50 సం?లకి పెంచాలని విజ్ఞప్తి చేశారు.సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,బీమా అమలు చెయ్యాలని కోరారు.ప్రభుత్వ ఉద్యోగులు మాదిరి రిటైర్మెంట్ వయసును 62 సం?కు పెంచాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలని వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలని కోరారు.పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టిఎ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలి లబ్దిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి. ఎస్ఆర్ఎస్ రద్దు చెయ్యాలని కోరారు.ఎస్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యాప్ లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు




# దిగ్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పనితీరు భేష్.

జహీరాబాద్

ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిగ్వాల్ నందు ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించుటలో మా ఉపాధ్యాయులు ఎప్పుడూ ముందుంటారని తెలియజేశారు. విద్యార్థుల హాజరు శాతం బాగానే ఉన్నా కొందరు విద్యార్థులు పాఠశాలకు అనుపస్థితి కావడం తల్లిదండ్రుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమం మరియు లక్ష్య కార్యక్రమాలను గురించి పాఠశాలలో వాటి అమలు గురించి వివరంగా చెప్పడం జరిగింది ఇంటింటా చదువుల పంట అనే యాప్ గురించి తల్లిదండ్రులకు వివరించారు అది పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆ యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని తల్లిదండ్రులకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వివరించారు పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి కోసం జరుగుతున్న కార్యక్రమాలను ఉన్నతి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు జిల్లా కేంద్రం సంగారెడ్డి లో జరిగిన సమావేశంలో జిల్లా అధికారులు మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకీర్ హుస్సేన్ ని ప్రశంసించినందువల్ల సమావేశంలో పాల్గొన్న అందరూ ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు సమావేశానంతరం మధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ఉపాధ్యాయులు ఎం మహేశ్వర్ డాక్టర్ కే వసంతరాజు బీ.జీ విజయలక్ష్మి అహమద్ హసీబుద్దీన్ వికార్ ,పి సురేష్ ,ఎం శ్రీనివాస్, కే భార్గవి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత నాయకుడు బెనర్జీ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.

**-దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్.**

ఆంధ్ర ప్రదేశ్ నంద్యాల డిసెంబర్ 16:
గత మూడు రోజుల క్రితం తన పొలం విషయంలో తనకు రావాల్సిన డబ్బులు అడగడానికి వెళ్లిన దళిత నాయకుడు బెనర్జీ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కే. ప్రసాద్ జిల్లా అధ్యక్షులు ఇ. చెన్నయ్య డిమాండ్ చేశారు.
శనివారం నాడు దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న దళిత నాయకుడు బెనర్జీని పరామర్శించడం జరిగింది.
అనంతరం పై నాయకులు మాట్లాడుతూ బెనర్జీ పొలం ఎవరైతే కొన్నారో వారు సకాలంలో చెప్పిన టైంకు పూర్తి స్థాయిలో డబ్బులు ఇచ్చి సమస్యలు లేకుండా పరిష్కరించుకోవాలని అన్నారు అలా చేయకుండా కొన్నవారు కొంత డబ్బులు ఇచ్చి ఒప్పుకున్నంత డబ్బులు ఇవ్వకుండా బెనర్జీకి చెందిన పొలాన్ని అమ్ముకోవాలని చూస్తున్నా తరుణంలో బెనర్జీ పొలం కొన్న వాళ్ళ వద్దకు వెళ్లి అన్నా నాకు మిగతా డబ్బులు చెల్లించి నా పొలాన్ని మీ పేరు మీద చేపించుకొని ఎవరికైనా అమ్ముకొవాలని చెప్పాడు ఈ మాటలు జీర్ణించుకోలేని అధికార మదంతో ఉన్న వారు బెనర్జీని నానా బూతులు తిడుతూ దాడికి దిగారు వారి నుండి ఎలాగోలా తప్పించుకొని హాస్పిటల్లో చేరి చికిత్స పొందుతున్నాడని అన్నారు అదేవిధంగా దాడులు ప్రతిదాడులు మంచిది కాదని



నంద్యాల పట్టణం శాంతికి నిలయం అటువంటి చోట హింసకు తావు లేకుండా పోలీస్ అధికారులు చొరవ తీసుకొని బెనర్జీకి న్యాయం చేయాలని అన్నారు.

# మహానంది, కృష్ణ నంది అటవీ ప్రాంతలో ప్లాస్టిక్ నిషేధం.

ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 16:
మహానంది. మహానంది మరియు కృష్ణ నంది క్షేత్ర ల పరిధిలోని నల్లమల అడవి ప్రాంతం చుట్టుపక్కల జనవరి ఒకటో తారీకు నుండి ప్లాస్టిక్ వస్తువులను నిషేధిస్తున్నట్లు ఎఫ్ ఆర్ ఓ దినేష్ కుమార్ రెడ్డి మహానందిలో పేర్కొన్నారు. నల్లమల అడవి ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల తో పాటు మహానంది క్షేత్రంలో కూడా పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రాలు కావడంతో భక్తులు విరివిగా స్వామి మరియు అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తూ ఉంటారని అలాంటి సమయాల్లో తమ వెంట తెచ్చుకున్న తిను బండారాలను ఇతర వస్తువులను ప్లాస్టిక్ కవర్లు, సంచుల్లో తీసుకొని వచ్చి క్షేత్ర ల సమీపంలోని చుట్టుపక్కల ఉన్న అటవీ ప్రాంతంలో పడవేస్తూ ఉన్నారని తెలిపారు. ఇలాంటివి వన్యప్రాణు లు తినడం వల్ల వాటి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. దీంతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలిసి పోవడానికి కొన్ని సంవత్సరాలు



కాలం పడుతుంది అన్నారు. అడవి ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకపోవడం వల్ల వర్షపు నీరు భూమిలో ఇంకిపోకుండా వాగులు వంకల ద్వారా నిరుపయోగంగా పోతుంది అన్నారు. అంతేకాక ఇలాంటి ప్లాస్టిక్ వ్యర్థాలని వర్షాకాలంలో వాగులు వంకల ద్వారా కొట్టుకొని వచ్చి వరద నీరు గ్రామాలను పట్టణాలను ముంచెత్తడంతోపాటు కాలువలు చెరువులు తెగిపోయిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయని ఎఫ్ఆర్ఓ దినేష్ కుమార్ రెడ్డి తెలిపారు. నల్లమల అడవి ప్రాంతంలోని అనుకోని ఉన్న ఆయా క్షేత్రాల అధికారులు కూడా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా స్థానిక వ్యాపారులను ఆదేశించాలని డిస్ప్లే బోర్డులు కూడా ఏర్పాటుచేసి భక్తులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు .

# ఎన్నికల కురుక్షేత్రంలో దేనికైనా సిద్ధమే తగ్గేదేలా

**- ఎన్.ఎమ్.డి ఫరూక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్16:
నంద్యాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ఆధ్వర్యంలో పట్టణంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో పెద్ద ఎత్తున నాయకులతో కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ.. విస్తృత స్థాయి సమావేశం ద్వారా నాయకులను కార్యకర్తలను కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని గతంలో నంద్యాల ప్రజల సహాయ సహకారాలతో ప్రేమ అభిమానాలతో మూడు దఫాలు ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో ఉన్నత పదవులు అలంకరించి నంద్యాలకు సేవ చేసే భాగ్యం కల్పించారు.ఇరవై సంవత్సరాల తరువాత మళ్ళీ నాపై నమ్మకంతో నంద్యాల అసెంబ్లీ సీటును కేటాయించిన చంద్రబాబు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని,నంద్యాల కోసం సొంత ఆస్తులను సైత్తం త్యాగం చేసిన చరిత్ర మాదని నేను చేసిన అభివృద్ధి మీ కళ్ళకు కనబడుతుందని వలస వాదులను నమ్మవద్దన్నారు.నంద్యాల ప్రజలకు ఎప్పుడు ఏఅవసరం వచ్చిన ఎటువంటి కష్టం వచ్చిన తోడుగా ఉంటానని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు.
మూడు నెలల్లో అధికారంలోకి రాబోతున్నామని అందరి సమస్యలు తిరుస్తామని హామీ ఇచ్చారు ఈ ఎన్నికల కురుక్షేత్రంలో ఎందాకైనా సిద్ధమేనని ఎక్కడ కూడా తగ్గేదే లేదని సృష్టం చేశారు.
పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి విజయవంతంగా తీసుకెళ్లాలని బూత్.క్లస్టర్.యూనిట్ ఇంచార్జ్ లకు దిశ నిర్దేశం చేశారు.
అదే క్రమంలో ఈ నెల 20వ తేదీన భోగాపురం మండలం పాలిపల్లిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం ముగింపు సభ ద్వారా ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తామని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో టీడీపీ నాయకులు మండ్ర శివనంద రెడ్డి.మల్లెల రాజశేఖర్.
ఎన్.ఎమ్.డి ఫిరోజ్.ఏరాసు ప్రతాప్ రెడ్డి. ఏవి సుబ్బారెడ్డి.తులసిరెడ్డి.రామచంద్రరావు. డాక్టర్ బాబన్.ఏవి.ఆర్ ప్రసాద్.మనియర్ ఖలీల్.వాహిద్






హుస్సేన్. చింతల సుబ్బారాయుడు.పోతుల రవి.కౌన్సిలర్ దూదేకుల.జైనాబ్ బీ.జనసేన నాయకులు నందు.చందు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత స్కౌట్స్ - గైడ్స్ నూతన కమిటీ ఎంపిక.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 16:
భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొని క్రమశిక్షణకే పెట్టింది పేరుగా మసలుకుంటుందని జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ - 2023 నూతన కమిటీని డిఆర్ఓ, డీఈవో ఆధ్వర్యంలో ఎంపిక చేయడం జరిగింది.
ఈ సందర్భంగా డిఆర్వో బి. పుల్లయ్య మాట్లాడుతూ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు ఎన్నికలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని, ప్రతి పాఠశాల సభ్యత్వం కొరకు 300 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన ప్రతి విద్యార్థి విద్యార్థినులు మంచి క్రమశిక్షణతో పాటు ఉన్నత స్థాయి విద్యలు అభ్యసించే అవకాశం ఉందని, దీంతోపాటు చదువు సంస్కారం అల వడుతుందని, ఎక్కడైతే క్రమశిక్షణ ఉంటుందో అక్కడ మంచి వ్యక్తిత్వం గల లక్షణాలు కలిగిన విద్యార్థులుగా తీర్చబడతారన్నారు. భారత స్కౌట్ అండ్ గైడ్స్ అనేది విద్యార్థులకు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని డిఆర్ఓ పుల్లయ్య అన్నారు. ఏవేని విపత్తులు సంభవించినప్పుడు స్కౌట్ విద్యార్థులు ముందుండి సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రోప్ ప్రారంభించాలని ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కమిటీ ప్రతిపాదించింది. స్కౌట్ లో చేరిన విద్యార్థులకు ఐదు శాతం రిజర్వేషన్ ఉంటుందన్నారు. స్కౌట్ మాస్టర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు నిర్వహించాలంటే చాలా ఖర్చుతో కూడిన పని అని, ముఖ్యంగా ఆగస్టు 15 స్వాతంత్రదినోత్సవం మరియు జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్కౌట్ విద్యార్థులకు నిర్వహణ ఖర్చు 40 నుంచి 50 వేల వరకు ఖర్చవుతుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వివిధ సంస్థల యాజమాన్యం వారికి తోచిన కాంట్రిబ్యూషన్ అందిస్తే ఈ సంస్థ నిర్వహణకు దోహదపడినవారవుతారన్నారు.
ఇందుకు సంబంధించి జిల్లా సెక్రెటరీ తూర్పు లింగారెడ్డి గారు తన ఆదాయంలో పది శాతం ఈ సంస్థకు కాంట్రిబ్యూషన్ గా ఇస్తానని ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో డీఈఓ సుధాకర్ రెడ్డి, డిప్యూటీ డీఈవో బేగ్, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లియో ఆంటోనీ, చిన్నయ్య, స్కౌట్ మాస్టర్స్ గైడ్ కెప్టెన్స్ స్కౌట్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.






# అంగన్వాడి వర్కర్స్ న్యాయసమ్మతమమైన సమస్యల పరిష్కరించాలి.

**-కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.**

**-గోస్పాడు మండలంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మద్దతు.**


ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 16:
రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అంగనవాడి న్యాయమైన సమస్యల పరిష్కారం చేస్తామని అధికారంలో వచ్చి నాలుగున్నర సంవత్సరం అయినా అంగన్వాడీల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్ట దంలో పూర్తిగా వైఫల్యం చెందారని సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు. విమర్శించారు. గోస్పాడు మండలం ఎమ్మార్వో కార్యాలయం వద్ద అంగన్ వాడి వర్కర్స్ చేస్తున్న సమ్మెకు ప్రత్యక్షంగా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా పకృద్దీన్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. సుబ్బరాయుడు సిపిఐ మండల కార్యదర్శి హరినాథ్. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లాసహాయ కార్యదర్శి లక్ష్మీదేవి. సిపిఐ నాయకులు మౌల. రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలోగత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే రూ.1000లు పెంచి అంగన్వాడీలకు వేతనం ఇస్తామని మాట తప్పను మడతిప్పను అన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. అంగన్వాడి వర్కర్స్ కనీస వేత మిరియాలు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందారని తెలిపారు?

# ఆలయ అభివృద్ధికి రూ 1,లక్ష116. రూపాయల విరాళం.



ఆంధ్ర ప్రగతి రుద్రవరం డిసెంబర్ 16:
రుద్రవరం సమీపంలోని కొండ మాయపల్లి పంచాయతీ పరిధిలోని వెలగల పల్లె పోలిమేరలో వెలసిన శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు రూ1 లక్ష116 రూపాయల విరాళం అందజేశారు. శనివారం ఆర్ కొత్తపల్లి గ్రామానికి చెందిన గంధం రఘునాథరెడ్డి, ఆయన భార్య రాధాకుమారి దంపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి కి విశేష పూజల అనంతరం,దేవస్థానం కమిటీ చైర్మన్ సింగతల మధుసూదనరెడ్డి, ఉపాధ్యక్షుడు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, ఆలయ కమిటీ సభ్యులు నాగన్న, రామారావు లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో తమ వంతు గా ఈ విరాళాన్ని అందజేయడం జరిగిందన్నారు.


# ఏపీలో ఎన్నికలు ముందుగానే జరగనున్నాయా..?




ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 16:
ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ముందుగానే జరగనున్నాయా? అంటే అవుననే సంకేతాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఇవాళ జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో సీఎం వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు అందుకు బలాన్నిస్తున్నాయి.అనుకున్నదానికంటే కాస్త ముందుగానే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని మంత్రులకు జగన్ సూచించారు.తెలంగాణలో 20 రోజుల ముందే షెడ్యూల్ విడుదలయ్యిందని మంత్రులకు జగన్ గుర్తుచేశారు. ఏపీలోనూ ముందస్తుగానే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందుకే మంత్రులు పూర్తి సన్నద్ధంగా ఉండాలని.. ఫిబ్రవరి మొదటివారంలోపే అన్ని కార్యక్రమాలు పూర్తి చేయాలని సూచించారు. షెడ్యూల్ ప్రకారం ఏపీ అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్లో జరగాల్సి ఉంది. కానీ తాజాగా సీఎం జగన్ వ్యాఖ్యలను బట్టి చూస్తే ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం కనిపిస్తోంది.

# రవితేజకి జోడీ కుదిరింది..

# ఆవిడ ఈవిడేనా!



ఈ నేపథ్యంలో గోపీచంద్ మలినేని ప్రాజెక్ట్ కి బ్రేక్ పడినా రాజా మాత్రం వెంటనే మరో దర్శకుడు హరీష్ శంకర్ ని లైన్ లోకి తెచ్చి కొత్త సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే మాస్ రాజా రవితేజ జయాపజయాలతో సంబంధం లేకుండా వరుసగా ప్రాజెక్ట్ లన్నీ పట్టాలెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. విజయాల సంగతి తర్వాత చూద్దాం..ముందు కమిట్ అయిన సినిమాలన్నింటిని సెట్స్ కి తీసుకెళ్లిన తర్వాత సంగతి ఆలోచిద్దాం? అన్న ధోరణిలో రాజా వేగం కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో గోపీచంద్ మలినేని ప్రాజెక్ట్ కి బ్రేక్ పడినా రాజా మాత్రం వెంటనే మరో దర్శకుడు హరీష్ శంకర్ ని లైన్ లోకి తెచ్చి కొత్త సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఈసినిమా ప్రకటన వచ్చిన నాటి నుంచి మాస్ రాజాకి జోడీగా సీనియర్ హీరోయిన్లను ఎంపిక చేస్తున్నారని..ముంబై...కన్నడ నుంచి కొత్త భామని తీసుకొస్తు న్నారాని..కొంత మంది భామలు రిజెక్ట్ చేసారని ఇలా రకరకాల ప్రచారం సాగింది. అయితే వీటిపై హరీష్ శంకర్ అంతే ధీటుగా సమాధానం ఇచ్చారు. ట్విటర్ వేదికగా అన్నిరకాల ప్రచారాలన్ని ఆయన ఖండించారు. సినిమా అనుకున్నప్పుడు రాజాకి హీరోయిన్ ఫిక్సైపోయిందని హింట్ ఇచ్చేసారు. తాజాగా ఆభామ ఈవిడేనని తెలుస్తోంది. బాలీవుడ్‌లో యారియాన్ 2లో రాజలక్ష్మిగా మెప్పించిన భామ భాగ్యశ్రీ బోర్సేనే రవితేజ సినిమాలో కథానాయికగా ఎంపికైందన్నది తాజా సమాచారం. నిన్నటి రోజున భాగ్యశ్రీ బోర్స్ టెస్ట్ లుక్ చేసినట్లు తెలిసింది. పాత్రకి అన్నిరకాలుగా ఆమె సరితూగుతుందని మేకర్స్ ఆమెని ఫైనల్ చేసినట్లు వినిపిస్తుంది. భాగ్యశ్రీ బోర్సే మోడల్‌గా కెరీర్ ప్రారంభించి అటుపై నటిగా ప్రమోట్ అయింది. అమ్మడికి ఇన్ స్టాలో మంచి ఫాలోయింగ్ ఉంది. అయితే భాగ్య శ్రీ పేరును హరీష్ శంకర్ అండ్ కో అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భాగ్య శ్రీని ఎంపిక చేసినట్లు కన్ఫమ్ అయితే నెట్టింట ఆమె పాపులారిటీ అంతకంతకు రెట్టింపు అవ్వడం ఖాయం. ఇప్పటికే సోషల్ మీడియాలో యమా యాక్టివ్ గా ఉండే బ్యూటీ అని అమ్మడి చర్యల్ని బట్టి తెలుస్తుంది



# లెహంగాలో షానాయా చిచ్చరపిడుగులా!

ఎప్పటికప్పుడు కొత్త ఫోటో షూట్లతో ఇన్ స్టాలో అభిమానులకు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది ముఖానికి మ్యాకప్ వేసుకోవడానికే ముందే ప్యాకప్ చెప్పడం ఎలాగో? తెలుసుకుంది షానాయా కపూర్. జాన్వీకపూర్ నటించిన 'గుంజన్ సక్సేనా'కి అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేసి ఇండస్ట్రీ వాతావరణం అలవాటు చేసుకుంటుంది. కెమెరా వెనుక పరిస్థితులు ఎలా ఉంటాయి? కెమెరా ముందు ఎలా ఉంటాయి? వంటి వివరాలు అస్టిస్టెంట్ గా పనిచేసి తెలుసుకుంది. కపూర్ వారసురాలిగా బాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చే ముందు కొన్ని రకాల అనుభవాలు భవిష్యత్ కి మంచిదే కదా అని భావించి ఆ రకంగా పరిశ్రమలో లాంచ్ అయింది. సిసలైన ప్రయాణం 2024 లో మొదలు పెట్టబోతుంది. ఈ బ్యూటీనీ కూడా కరణ్ జోహార్ పరిచయం చేసే బాధ్యతలు తీసుకున్నాడు. ప్రస్తుతం ఆ సినిమా కోసం సన్నధం అవుతుంది. ఇక అమ్మడి సోషల్ మీడియా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు కొత్త ఫోటో షూట్లతో ఇన్ స్టాలో అభిమానులకు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తనదైన మార్క్ ఎలివేషన్లతో కుర్రకారుని ఆకర్షిస్తుంది. తాజాగా షానాయా మరో హాట్ ఫోటోతో నెటి జనుల ముందుకొచ్చేసింది. ఇదిగో ఇక్కడిలా డిజైనర్ లెహంగాలో సెగలు పుట్టించే భంగిమతో ఆకట్టుకుంటుంది. సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆస్తా శర్మ లెహంగా సెట్‌లో షనాయను ఇలా స్టైల్ చేసింది. బహుళ-రంగు పూల ఎంబ్రాయిడరీతో అలంకరించబడిన ఐవరీ లెహంగా స్కర్ట్.. బ్లౌజ్ -దుపట్టాలో అమ్మడు ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఎత్తైన నడుము %సూ%-లైన్ సిల్హౌట్.. స్కాలోప్డ్ బార్డర్‌లు.. సీక్విన్ అలంకారాలు.. ఫ్లవర్ అప్లిక్ వర్క్.. బీడ్ ఎంబ్రాయిడరీ అమ్మడిని మరింత అందంగా మలిచాయి. నెక్ పై అమ్మడు ఎంపిక చేసుకున్న నెక్లెస్..చెవి పోగులు ప్రతీది లెహంగాని పక్కాగా మ్యాచ్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. అభిమానుల్ని ఆ ఫోటో ఎంతో ఆకట్టుకుంటోంది.



# ఏమి ఈ విరహ జ్వాల జానూ?

పూర్ బాడీ లాంగ్వేజ్ అమాంతం మారింది. మత్తు కళ్లతో చిత్తు చేస్తోంది. మతులు చెడే భంగిమలతో హొయలు పోతోంది. ఏమి ఈ విరహజ్వాల జానూ.. మత్తు కళ్లతో కవ్విస్తావు.. చిత్తు చిత్తు చేస్తావు. మతులు చెడి మంచమెక్కుతున్నారు యూత్. ఇంతగా యువతను దారి మళ్లిస్తున్న ఈ పాపం నీదే! ఇదిగో ఇక్కడ జాన్వీ కపూర్ లేటెస్ట్ ఫోటోషూట్ కి అంతర్జాలంలో స్పందన ఇలా ఉంది. ఘాటైన వ్యాఖ్యలతో నెటిజనులు వేడెక్కిస్తున్నారు. నిజంగానే ఇటీవల జాన్వీ కపూర్ బాడీ లాంగ్వేజ్ అమాంతం మారింది. మత్తు కళ్లతో చిత్తు చేస్తోంది. మతులు చెడే భంగిమలతో హొయలు పోతోంది. స్టైల్ ఐకాన్ గా .. రెబల్ క్వీన్ గా మైమరిపిస్తోంది. జాన్వీ కపూర్ వరుస ఫోటోషూట్లు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారుతోంది. అయితే జాన్వీకపూర్ తాజా ఫోటోషూట్ లో ట్రెడిషనల్ బ్లాక్ శారీ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. అందానికి అందం వేడెక్కించే యవ్వన శిరులు మతులు చెడగొడుతున్నాయి. %సూశ్రీంశీ =ముం% - ఆ హీరో పార్టీ గురించే ఫిలింనగర్ గుసగుస అందునా మిర్రర్ సెల్ఫీతో జాన్వీ ఇంకా స్పెషల్ గా కనిపించింది. అద్దం కనిపిస్తే చాలు

అమ్మాయిలు సెల్ఫీ షూట్ లు ఫోటోషూట్లతో చెలరేగిపోతుంటారు. అలాంటిది జాన్వీ ఇలా స్పెషల్ ఫోటోషూట్ కోసం మిర్రర్ ని ఆశ్రయించింది. అద్దంలో అందగత్తె జాన్వీ ప్రతిబింబం నిజంగానే మతులు చెడగొడుతోంది. అయితే జాన్వీ ఈవిల్ ఐ నుంచి తనను తాను కాపాడుకోవాల్సి ఉంటుంది!! జాన్వీ కపూర్ టాలీవుడ్ లో ఆరంగేట్రం చేస్తున్న సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన జాన్వీ 'దేవర' షూటింగ్ లో పాల్గొంటోంది. ఈ సినిమాపైనే ఈ బ్యూటీ ఫోకస్ అంతా. తన తెలుగు సినిమా డెబ్యూని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది జాన్వీ శ్రమిస్తోంది. దేవర కోసం ఇటీవల బాలీవుడ్ సినిమాలను కూడా తగ్గించుకుంది. ఇక దేవర చిత్రాన్ని కొరటాల రెండు భాగాలుగా ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే



# గోల్డెన్ గ్లిట్టర్ ఔట్ ఫిట్ లో బుట్టబొమ్మ

అల్లు అర్జున్ డీజే సినిమా తో టాలీవుడ్ లో మొదటి సక్సెస్ ను దక్కించుకున్న ముద్దుగుమ్మ పూజా హెగ్డే స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారి వరుసగా భారీ చిత్రాల్లో నటించింది. అల్లు అర్జున్ డీజే సినిమా తో టాలీవుడ్ లో మొదటి సక్సెస్ ను దక్కించుకున్న ముద్దుగుమ్మ పూజా హెగ్డే స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారి వరుసగా భారీ చిత్రాల్లో నటించింది. దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించిన ముద్దుగుమ్మ పూజా హెగ్డే ఇప్పుడు కాస్త డల్ అయ్యింది అనిపిస్తోంది. సినిమాల పరంగా స్లో అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. అందాల ఫోటో షూట్స్ ను షేర్ చేయడం ద్వారా బాలీవుడ్ ముద్దుగుమ్మలకు ఉన్న స్థాయిలో ఇన్ స్టా లో ఫాలోవర్స్ ను కలిగి ఉంది. తన ఫాలోవర్స్ కోసం తాజాగా మరో అందమైన ఫోటో షూట్ ని షేర్ చేసింది. గోల్డెన్ గ్లిట్టర్ డ్రెస్ లో బుట్ట బొమ్మ పూజా హెగ్డే చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ రేంజ్ లో అందంగా ఉన్న పూజా హెగ్డే కి ఇంకా కొన్నాళ్ల పాటు ఇండస్ట్రీ లో స్టార్ హీరోలకు జోడీగా నటించాల్సిన సత్తా ఉంది. కానీ ఆమెను ఫిల్మ్ మేకర్స్ పట్టించుకోక పోవడం దారుణం. గుంటూరు కారం సినిమాతో పాటు మరి కొన్ని సినిమాల్లో కూడా ఈ అమ్మడు నటించాల్సి ఉన్నా కూడా నటించలేదు. దాంతో ఈమెకు ఆఫర్లు రావడం లేదు. ఒక్క ఛాన్స్ అన్నట్లుగా ఈ అమ్మడు ఎదురు చూస్తోంది. అదృష్టం కలిసి వచ్చి ఒక్క ఛాన్స్ దక్కి హిట్ అయితే తప్పకుండా ఈ అమ్మడు మరో అయిదు ఆరు సంవత్సరాలు చక్రం తిప్పే అవకాశాలు లేకపోలేదు. మరి ఆ ఒక్క ఛాన్స్ దక్కి హిట్ అయ్యేనా చూడాలి